# లెప్రసీ

## 1

యేమిటంటారు జబ్బు? కుదురుతుందా? అనడిగాడు తండ్రి రామదాసు.

అల్లోపతీ, యూనానీ, హోమియోపతీ వైద్యాలు చేసే ఘటికులున్నారే, మానసికవ్యాధులు కుదిర్చేవారున్నారు. యోగాథెరపీ, డివైన్ టచ్ థెరపీ, భూతవైద్యం మెస్మరిజం, హిప్నాటిజం, యివిగాక లాఫ్టరీజ్ ది బెస్ట్‌మెడిసిన్ అనికొత్తగా నవ్వుల థెరపీ వచ్చింది అంటున్నాడు ధన్వంతరి.

అవన్నీ విన్నాలెండి డబ్బూవదిలింది మీరేమైనాసాంత్వనంగా చేస్తారేమోనని గంపెడాశతో వచ్చాను. మీరూ పేరు మోశారు ధన్వంతరిగా.

అలా అయితే గుండెకాయి చేసుకునే వచ్చివుండాలి అన్నాడు ధవ్వంతరి.

వచ్చివున్నాము అన్నాడు రామదాసు.

అసలు అదిజబ్బు అని మీకెందుకు అనిపించింది? అది మనస్తత్వం అనుకోకపోయారూ?

యేతత్త్వమైనా కుదర్చాల్సిందే. ఒక్కమాటా ఒక్కవేళా సరిగావుండదు. మొండి శిఖండిలాగా జవాబిస్తాడు. చావబాదా ననుకోండి వళ్ళప్పగించి చూస్తూ నిలబడతాడు, రామదాసు విసుగ్గాచూశాడు

"కొన్ని సిమ్‌టమ్స్ విందాము"

రామదాసుకి బోత్సాహమందింది. వంటినిండా బట్ట కట్టుకోదాలి. దిస మొలతో అందరెదుటికి వెళ్ళగూడదని లాంగుతొడిగాను అప్పటికి వయస్సు మూడేళ్లే నాబిడ్డకి మాట లన్నీ వచ్చేశాయి. పద్యాలే వినిపించాడు. తిరుగుళ్లు మరు గుళ్లువచ్చేశాయి దేవుడిచ్చినయుంగబు దాచనేల అని భీమకవి లాగా అన్నాడు మొదను బట్టలేదు తుదమబట్టలేదు వడుమబట్ట గడ్డ నగుబాటుగాదకొ అని చదివాడు.

భీమకవిగొప్పవాడై నాడు గదండీ మంచిపోలికే భీమకవి కళింగగంగును తిట్టినా, మళ్లారాజ్యంవచ్చేట్టు దీవించాడు. మీ అబ్బాయీ గొప్పవాడౌతాడు. వూరడింపుగా అన్నాడు,

యేదీ వేములవాడ భీమకవికి రాజగౌరవం లభించనే లేదు తిట్టుకవి అని పేరు బట్టాడు నాబిడ్డామరికొంచెం యెదిగాడు ధోవకట్టి చొక్కాతొడిగి వుత్తరీయం వేశాను, యెందుకివన్నీ నాకున్నవి తక్కిన మేలున్నకీవున్నాయె యేంచూస్తే. అన్నాడు భాగవతంలో దశమస్కంధంలో కృష్ణుని మీదికెన్ని నేరా లెక్కాయి. అందులో ఒకటి మగపోడుములు బోతున్నా డప్పుడే అనేదొకటి అదంతా కవిత్వం అనుకున్నగానండీ, వీడినిచూస్తే నిజమే ననుకున్నానుసుమండీ. మామేనత్త పేరు రామాయమ్మ, అమె నన్ను చూడవచ్చింది. వీడామెను రమాయమ్మా! నేను నీకు పరసేనా? అని అడిగాడు ఆవిడ తిట్టి యేడిచి ఆనాడే వెళ్ళిపోయింది. అవిడ ప్రైవేట్ లైఫ్, యెఫేర్సూ వీడికెట్లా తెలిశాయో అని విడ్డూరం గలిగింది అంతేనా ధన్వంతరిగారూ, ఏకేశ్వరోపాసనమతం వాళ్లిచ్చే ఉపన్యాసాలువిన్నాడు. అమతంగొప్పదిట తానుపుట్టిన మతం

కొద్దిదిట యేకేశ్వరుడూ మోసగించమని చెపుతూన్నాడా యేమిటి, నాకు తెలియక అడుగుతున్నాను ధన్వంతరిగారూ! తనక్లాస్ మేట్సందరికీ మనవేషంవేసి తెచ్చి సహపంక్తిభోజనం కానిచ్చాడు. పంక్తిభోజనం వారెవరో తరవాత తెలిసింది. హరి హరీ వంటి టి లోనా? ప్రాయశ్చిత్తం యెలా చేసుకోవాలో తెలియలేదు. అని దుఃఖించాడు తండ్రి.

నిబ్బరం. నిబ్బరం, రామదాసు గారూ! ఇప్పుడు యెయిడ్స్ అనేవ్యాధి ముమ్మరంగా కనిపిస్తున్నదని అంటు న్నారు వైద్యులు. పత్రికల్లోనూ చదువుతున్నాను, కొన్నేళ్ళ క్రితం క్షయవ్యాధి వికటతాండవమాడింది దాన్ని క్యూర్ చేయటం కనిబెట్టారు వైద్యులు, యెయిడ్స్‌ను నిర్మూలించ టానికీ ఔషధాలు కనిబెట్టమని, నేమ్ ఫేమ్ మనీ సంపాయించిన తారలు ఫండ్‌పోగుచేసి యిస్తున్నారు. అని ఆగాడు.

ఆ సంగతెందుకిప్పుడూ నాకువినాలనిలేదు.

సరే వదిలేద్దాం దీనిపేరడిగారు గదూ. దీనిపేరు లెప్రసీ నిదానంగా అన్నాడు ధన్వంతరి.

ఆఁ! అనినోరుదెరిచి మూర్ఛపోయాడు రామదాసు. ధన్వంతరి చల్లని నీళ్ళుచల్లి, విసిరాడు,

రామదాసు తెప్పరిల్లి లేచాడు వంటిమీద మచ్చలేం లేవండీ ధన్వంతరిగారూ బంగారమల్లే వున్నాడు నాబిడ్డ ఉక్కుకడ్డీ ఓజలుబులేదు. జర్వంలేదుసయించదు అనడు. పెటేవన్నీ తిని హరాయించుకుంటాడు,

అది శరీరానికి రాలేదు రామదాసుగారూ మనస్సుకు వచ్చింది అట్టితత్త్వంపై తృకంగా గూడారావచ్చు తల్లివేపున్నా రావచ్చు తండ్రివేపున్నా రావచ్చు. అంటున్నాడు.

"యెవరికీ రాలేదండీ అంతా మర్యాదస్తులే".

తల్లిడిల్లకండి అయిదుతరాల ముందువారికున్నా న వస్తుంది. గొప్పతనమూ, పమర్థతాగూడా అలాగే సంకమిస్తాయి. పర్ సి విరామన్ మేనల్లుడు మేనమామంత గొప్పవాడే రాజారవివర్మ మేనమామ గొప్ప పెయింటర్. మేనల్లుడింకా గొప్పవాడై నాడుగాదా.

యేమైనా ముందుంటే చెపుదురూ. ముందు ముందు ముదురుతుందేమో కర్మ రామదాసునుదురు కొట్టుకున్నాడు. ఉత్తరీయింతో మొహం తుడుచుకున్నాడు.

స్థిరంగా కుర్చీలో కూచుని యిదంతా చూస్తూవింటున్న కొడుకు యింద్రజిత్ వైద్యునివంకే చూచాడు.

ధన్వంతరి రామదాసు వంక చూస్తూ చెప్పాడు.

హరినామస్మరణ చేయించండి రెగ్యులర్ వ్యాయామం విభీషణుడు తనఅన్నలల్లే నష్టపోకబాగుపడింది హరినామ స్మరణవల్లే వాడితల్లి కైశికి వాడికి హరి భక్తినేర్పింది. గభిక్కిన అన్నాడు రామదాసు. హరిమాట దేముడెరుగు వీడికి భక్తిలేదు సరిగదా భయమూలేదు ఒడుగుచేసుకోనంటాడు, గాయత్రిజపించనంటాడు. మళ్లానుదురు కొట్టుకున్నాడు తండ్రి

అతను చదువుతా నన్నంతవరకు, మీరుచదివించ గలిగినంతవరకు చదివించి, అతని మానాన అతన్ని వదిలేయండి. ధన్వంతరివ్రాసిన ప్రిస్క్రిప్షన్ అదే.

తండ్రి కొడుకునిలేవదీసి, వుత్తరీయం దిద్దుకుంటూ వెళ్ళిపోయాడు

ప్రిస్క్రిప్షన్‌ఫాలో అయాడు రామదాసు.

యేళ్లు దొర్లిపోయాయి. రామదాసు వీలునామా వ్రాసి కాల గర్భంలో కలిసిపోయాడు.

ఈ బిడ్డను దయగా చూడాలి. జబ్బుపడిస్తూ వుంటుంది అదొక క్లాజు వీలునామాలో.

## 2

ఇంద్రజిత్ యం. బియే. అనే మూడక్షరాలు తెచ్చుకున్న గ్రాడ్యుయేట్ అయాడు. మార్కెటింగ్ నేర్చాడు పదేళ్లలో మిలియనీర్ అయాడు. కాసెట్టీ లైబ్రరీ, యెలక్ట్రానిక్ పరికరాలు మరియు రిపేర్‌షాపూ వాచ్ హాస్పటర్ అనే అంగడి, స్నోవైట్ అనే డ్రైక్లీనింగ్ కొట్టు, మెడికల్‌హాల్ ఆయుర్వేద ఔషధాల అంగడి, హనిమూన్‌హాల్ జీన్స్ కార్నర్, ఫాన్సీ షాపు స్త్రీలకి ప్రత్యేకించిన కొట్టు, గిఫ్ట్ కార్నర్స్, షూమార్ట్, వర్కింగ్ వుమన్ సేవింగ్ బాంక్ స్త్రీల చేతనే నడవబడుతున్నది, ప్రైవేట్ బస్ వర్కింగ్ వుమన్‌కోసం ప్రత్యేకించి, దానిలో డ్రైవర్ కండక్టర్, క్లీనర్, టెక్నీషియన్ స్త్రీలే, బేబీ కేర్ సెంటర్ బుక్‌స్టాల్, ఫస్టెయిడ్ సెంటర్. ఇలా ఒకదాని తరవాత ఒకటి యెస్టాబ్లిష్ చేస్తూవెళ్లాడు యింద్రజిత్ నలుగురు మిత్రులూ తానూ కలిసి పబ్లిషింగ్‌హౌస్ అని ఓపెన్ చేశారు.

కొన్నిటి మీద మేనేజర్‌లని నియమించాడు కొన్ని తానే మేనేజ్ చేస్తున్నాడు.

ఉద్యోగాలలో స్త్రీల శాతం పెరిగింది చారిస్మా, నవ్వుతూ మాట్లాడటం, మేనర్స్, ఫార్మాలిటీస్, అహం కనపడనీయక పోవటం, ఫ్రెండ్లీగా వుండటం అవీ అతని విశేషాలు.

పరిపూర్ణపురుషుడైనా యింకా పెళ్ళాడలేదు పిల్లనిస్తామని వచ్చిన వారిని కవ్విస్తూ హాస్యాలాడుతూ. మాట్లాడుతాడు కవ్వింపు వెనకవున్నది అర్థంకాగానే వచ్చిన వాళ్లు నెత్తిన గుడ్డేసుకుపోతారు. అయినా ఖుషీగానే కనిపిస్తాడు యింద్రజిత్.

అందర్నీ అలా యేడిపించి తరిమేస్తారేం? అని అడిగాడో భాగస్వామి ఫ్రెండు.

ఇంట్లో చాలా పాలుంటే ఓ ఆవును గూడా పెంచటమెందుకు? అని నవ్వాడు యింద్రజిత్.

ఆనాడు యి టిమఖం పట్టిన లూసీ టైపిస్ట్‌కి, స్టెనో మార్గరెట్‌కి, సేల్స్‌గళ్ అజీమున్నీసాకి కుర్‌క్రటుబాలాంబకి కన్సల్టెంట్ డాక్టర్ పార్వతికి, రిసెప్షనిస్ట్ భారతికి కుసుమకి, బేబీ సిట్టర్ శైలజకీ తమ బస్ కంటబడలేదు.

యేదైనా జాబ్‌లో యిరుక్కున్నదేమో లూసీ. దాన్నెప్పుడూ ఫిట్‌గా నేపుంచుతాడు బాస్ ఇద్దరు డ్రైవర్లు ఒకడు రాకపోతే ఒకడుంటాడుట అన్ని భద్రతలూ తీసుకుంటాడు బాస్,

మనబాసా! అదో మొస్తరు మనిషి యేదైనా ఇన్‌క్యురబుల్ డిసీజ్ పీడిస్తున్నదేమో. ఆయన జోక్స్ విసురుతుంటే

సమర్థించుకొసినేనూ అన్నాను. మీరు మాచెస్ తిప్పేస్తున్నారు సార్ స్త్రీ అంటే యెల్లో గ్రీయేమో ఇప్పుడు విదేశాల్లో సజాతీయ వెడ్డింగ్స్ జరుపుకుంటున్నారుట మీకలాంటి ఐడియా వుండి వుండాలి హండ్సమ్ మేచ్‌వున్నాది, బాస్ నవ్వుతూనే కరెక్ట్ కరెక్ట్ అన్నాడు నాకు నవ్వొచ్చింది. బాలాంబా నవ్వుతూ అన్నది. అదేమంత నవ్వు వచ్చేది కాదు. నేను సమర్థించకగానే, బాస్ మీకు నచ్చినమాచ్ కుదిరిందను కోండి చిన్న మంగళసూత్రాలా, పెద్దమంగళ సూత్రాలామీ ఆచారం కన్నడులవీ, తమిళియన్స్‌వీ మరోడిజైన్లోవుంటాయి అంటే అప్పుడూ బిళ్లల్. బిళ్లల్. అని నవ్వాడుబాస్.

నేనూగమనించా. స్థిరంగా నిలబడలేడు. కదిలిపోతూ వుంటాడు పార్కిన్సన్ డిసీజేమో ననుకున్నా జుట్టు పీకుంటూ వుంటాడు. అన్నాది పార్వతమ్మ.

అంతేగాదు సీరియస్‌గా మాట్లాడుతున్నా, గేలిచేయటమో మిమిక్ చేయటమో చేస్తాడు మైఫెయిర్ లేడీ అనే సినిమాలో హిగ్గిన్స్ లాగానన్నమాట. నేనవన్నీ పట్టించుకోను జీతం ఫస్టుకల్లా చేతులోకొస్తున్నాదని చూస్తా మెడికల్ కన్సల్టెంట్ అన్నది. చిన్న అబ్బాయిని అనుకుంటాడు. వూపిరితిత్తులకే చోట చేయివుంచి, కుడిచేతినడిమివేలితో కొట్టి చూసుకుంటాడు. అది డాక్టరు అలవాటు కొన్నాళ్లు మెడిసిన్ వెలిగించాడేమో.

మనకెందుకు జాబ్స్ చూపించాడు అదే గొప్ప అదుగో మనబస్ వచ్చేస్తున్నది రండిపోదాం అన్నది మార్గరెట్ బస్ వేపునడిచారు రాగానే యెక్కారు

ఇద్దరు మిగిలిపోయారు బస్ కదిలిపోయింది.

ఇవాళ మరీ ముభావంగా వున్నావేం సుశీలా! మరీ మోటు హాస్యాలాడితే వినలేక హర్ట్ అయినావా బాస్ స్వభావమే అంత స్పోర్టిల్‌గా తీసుకోవాలి

తల అడ్డంగా తిప్పింది సుశీల-

వాళ్లవాగుడు నువ్వావిన్నావుగా విశాలా! మనిద్దరం ఒకటనుకుంటే, హోరూమంతా సర్ది క్లీన్ చేయమన్నాడు బాస్ చాలాటైం పట్టింది సైజుల ప్రకారం పుస్తకాలు అల్మర్లోసర్ది, బుక్‌షెల్ఫ్ తుడిచి జర్నల్స్ అమరుస్తున్నా సరీగ్గా అమర్చ లెదేమో ఓనావల్ కిందబడింది దానిలోంచి ఓ ఉత్తరం కింద బడింది. చిరునామా బాస్ దే యెవరువ్రాసిందీ అడ్రస్ లేదు. పూడదీసి చదివాను యెవరువ్రాసిందీ అర్థంగాలేదు. వ్రాసింది స్త్రీ అని అర్థమైంది గుంభనగా వ్రాసింది. సరిగా అర్థంగాలేదు చదుపుకున్నదే అయివుండాలి ఆలోచిస్తూ ఉత్తరం మడిచి పుస్తకంలో వుంచుతుండగా అడుగులచప్పుడు వినబడింది బాస్ వచ్చాడేమోనని వాకిలి వేపుచూశాను,

సోది చెప్పావు సుశీ, కుడిభుజమంటే పురుషుడని తెలి యదామాయయ్యా యడమభుజమంటే ఆడ కూతురని తెలి యదామాయమ్మా! అంటూ పుల్లపట్టుకున్న చేతి నిటూ అటూ ఆడిస్తుందిగానీ సోదమ్మ యెవరుపుట్టబోయేదీ చెప్పదు యేమని అర్థమైందీ చెప్పు.

ఆ అమ్మాయి యేదో క్రైసిస్‌లో యిరుక్కున్నట్టున్నది నన్ను తప్పుగా అర్థంచేసుకున్నారు నాకు మనీలేక పోవచ్చుగానీ లేకి మనిషినిగాను పెద్దింటి బిడ్డనేఅన్నీ ఆపేయాలివస్తున్నది మీరా శించినది బూడిదలోపోసినవన్నీ రే అని వున్నది సంతకంలేదు

ఆనాలుగులైన్లే? ఆశ్చర్యం అభినయించింది విశాల.

తక్కినలైన్లు చెరిగిపోయాయి, గుర్తులేవు అదుగో మన బస్సేనేమో.

బాస్, అసంబద్ధంగా, అశ్లీలపదాలు వేస్తూ మాట్లాడుతాడు వుండుండి ముద్రలు గూడా పడతాడు నేగమనించా కాని నవ్వుతూనే వుంటాడు అన్నాది విశాల.

దానివల్ల యేమని తేల్చావు? నీవు సోదమ్మలా గే మాట్లాడుతున్నావు సుశీల విసుగు చూపింది.

పరే బ్లంట్‌గా చెప్తా, తప్పుగా అర్థంచేసుకోకు గుప్త. దానాలు చేసే అలవాటుండి వుండాలి. ఆడపిల్లల్ని మగ బిడ్డన్నీ గూడా చదివిస్తూవుండి వుండాలి, కాని ప్రతిఫలాపేక్షలేకుండా యే పనీ చేయడని గ్రహించా. అచదువుకునే వారుతమను తాము సపోర్ట్ చేసుకోవాలని ఐడియా అయివుండాలి తనవల్ల జరిగేతప్పులు అవతలివారి మీదికి నేట్టియటం యిష్టం ఛస్తే తప్పొప్పుకోడు నూత్న యవ్వనంలో అడుగు పెట్టి పూలచెట్టు మొగ్గతొడిగినట్టున్న ఆడపిల్లను చూసి పంతోషిస్తూవుండిపోలేదు అని తేల్చేను నాజోలికి రాలేదనుకో నేను టినేజరునూగాను చదువూ ముగించెశా ఇంక మొనేటరీ అశకూ లొంగేఛాన్సు లేదు. బస్ వేపుచూసింది.

ఐసీ ఇప్పుడర్థమైంది ఆఁ ఇప్పుడత్థమైంది బాగాగుర్తొచ్చింది విశాలా వెయిటింగ్‌రూమ్‌లో కూచుని, మాట్లాడుతున్నాము లూసీమగవాడి స్వార్థం చెపుతూ నవ్వుతున్నది

ఫ్లర్ట్ చేయమంటాడుగానీ బాస్. వెడ్డింగ్ రింగ్ కొనవా అతడు. అదేటైయితే బాస్! హి విల్ ట్రై టు సేవ్ హిజ్ స్కిన్. వింటున్న బాస్ తడుముకోకుండా అన్నాడు.

అప్పటి రోజుల్లో వెడ్డింగ్ రింగ్‌తో వచ్చేయున్నది? లూసీ మోహం కళలు మారింది తన మదర్ని గేలిచేస్తున్నాదన్నాత దేశంగా అనుకున్నది తరవాత నాతో ఒంటిగావున్నప్పుడన్నది. తనతండ్రి ప్రేమించి రింగ్ పెట్టనేలేదుట చర్చికి రానన్నాడుట. తనతల్లి నోరుమంచి పాడుతూ నెగ్గుకొచ్చిందిట తండ్రి ఫారిన్ వెళ్లిపోయాడుట. అలాగే ట్యూటర్ సరస్వతి, తెలుగుటమ్మ ఆవిడ, శంకరభగవత్ పాదులు హేతువాది ఆయన్ని ప్రచ్ఛన్న బౌద్ధుడనేవారు పండితులు మండనమిశ్రుని ద్వైతమతాన్ని వాదనలో ఓడించాడు. మండనమిశ్రుని భార్య ఉభయభారతి, తీర్పరి ఇద్దరి మెడల్లో పూలదండలు వేసి తన భర్తను చూస్తున్నాది వచ్చిచూస్తే తనభర్త మెడలో దండ వాడిపోయి కనిపించింది. భార్య సగందేహం కనక తననూ గెలవాలన్నది అడగమన్నాడు శంకరభగవత్ పాదులు. కామశాస్త్రానికి సంబంధించిన ప్రశ్న వేసింది. భగవత్పాదులు బ్రహ్మచారి చెప్పలేడు ఓడిపోతాడని ఆశించింది, కాని భగవత్ పాదులు చమత్కరించారు.

తల్లీ! అది అనుభవైక వేద్యము. ఎంత తెలియజెప్పినా అర్థంగాదు. అనుభవించితే తెలుసుకుంటారు. దైవమున్నాడనేదిగూడా అనుభవంవల్లే తెలుస్తుంది అలా చెప్పుకెళ్తున్నది సరస్వతి గభిక్కన బాసు తాను తాగే టీ కప్పు ఆమెల్ల మీదుంచి నవ్వుతూ అన్నాడు.

చూపిస్తారా అనబోయాడూ శంకరుడూ! దానికి సరస్వతి చాలానొచ్చుకుని చెంపలేసుకున్నది అలామాట్లాడటం సంస్కారాన్ని వెల్లడించదు బాస్ హాస్యానికైనా శంకరభగవత్పాదుల్ని గేలిచేస్తే నేను వినలేను దేశానికి నాలుగువైపులా అద్వైతం వ్యాప్తిలోకితెచ్చారు దర్శనాద్వైతం చూపించారు. లెవర్ని చూస్తే కలిగేజుగుప్స కలుగుతుంది. సారీ. అదొక కల్చరేమో మంచితెలుగు మాట్లాడటం నేర్చుకోండి అన్నది.

మీరే నేర్పాలెమో! అన్నాడు నవ్వుతూనే.

తప్పకుండా నేర్పుతా లెప్రసీ క్యూర్ ఔతున్న యీ రోజుల్లో మీమానసిక జాడ్యాన్ని కుదర్చలేనా. అని కప్పుసాసరూ వదిలేసిలేచింది. ఆమె టీ తాగనేలేదు, టీలో పొరపాటున ఉప్పు కలిపి నాముందుంచాడు సర్వర్. అని వెళ్ళిపోయింది.

ఐ. సీ. బస్ వచ్చేసింది పోదాంరా చాలాదూరం వెళ్లాలి పర్స్‌విప్పిచూసి ఛేంజ్‌వున్నాదని సంతోషిస్తూ బస్‌యెక్కింది విశాల.

3

ఆనాడు బంద్ పోలీసుజులుమ్ యెక్కువైందనీ కిరాణా షాపులో శాంపుల్స్ చూడాలి, కల్తీయెకువైందని నూనె నేయి, పప్పులూ యివ్వమన్నారుట వాహనాలు ఆగిపోయాయి నడవగలిగినవారు నడుస్తున్నారు అక్కడాడక్కడా పక్కదార్లలో, కార్లూ, స్కూటర్లూ, సైకిళ్లు నడుస్తున్నాయి. మెయిన్ రోడ్డు మీద ఆటోనడిచినా, సైకిల్ రిక్షాకంటబడినా అపిచక్రాల్లోగాలి తీసేస్తున్నారు డ్రైవర్లు

అం[ధా బందేమో సుశీలా? అన్నది విశాల

లేదు మనసిటీ బంద్ అంతే యెక్కడి కెళ్లాలని పాద యాత్ర మొదలెట్టావూ? అన్నికొట్లూ మూసేశారే విశాల దూరానికి చూస్తూ అన్నది,

యేమైనా కొనాలని కాదు పాదయాత్ర కొట్లతో పనీ లేదు మాబంధువు ఫోన్ చేసింది. కూతురుకి వయసొచ్చిందట స్నానమైంది. నక్షత్రం మంచిదిగాదు శాంతిచేయాలన్నారుట పక్కయింటివారు పిన్నీ అత్తా అనిపిలుస్తుందిలే వాళ్ళని కాని మగడు ఒప్పుకోలేదుట సింగినాదంకాదూ అనిగేలిచేశాడట పోనీ ఓ టెంకాయన్నా తెచ్చి పెట్టరూ అమ్మవారిని పూజించి టెంకాయకొట్టి నైవేద్యం పెడతాను అనిజాలిగా అడిగిందట.

పాకెట్‌మనీ యివ్వడూ మగడూ, అదివాడుకోదూ మీ బంధువు?

ఇవ్వడు ఇవ్వకపోగా టెంకాయూ గాడిదగుడ్డా! అని కొబ్బరినూనెసీసా అందుకుని విసిరేప్పటికి. అదిగోడకి కొట్టుకుని పగిలినూనె అంతా నేలపాలైందిట, భార్య గబగబా వెళ్ళి గిన్నెలోకి చేతితో అద్దియెత్తేసిందిట నూనెని నేల శనగపిండితో కడిగి, విమ్‌వేసిరుది నీళ్లుజల్లి తుడిచెసిందిట చేతులో చిన్న గాజుపెంకుగుచ్చుకుని రక్తమొస్తే పెంకుతీసేసి పసుపురాసిందట నువ్వు రావిశాలా? అమ్మాయికి హారతన్నా యిద్దాము, ఆయన టెన్నిసాడటానికి, పేకాడటానికి క్లబ్బుకివెళ్లారులే. అని అది గిందిగంటకింద, బయలుదేరేప్పటి కాలస్యమైంది మగడు కొన్నాళ్లు ఆర్మీలో వున్నాడులే. సీసా అలవాటు అదింట్లోలేదేమో అన్నది విశాల.

అదృష్టకు తనం సీసాతెచ్చి పెట్టదు రక్తంలోనే వుంటుంది దోషం తెపసీ అంటే రక్తదోషం కొంతమంది రక్తం కలియక దోషం తెచ్చిపెడుతుంది, ఆముదమూ కొబ్బరినూనే కలియవు కొన్ని నూనేలు కలిసిపోతాయి నేను కొబ్బరినూనెలో కొంతరడిన్ అనే హెరాయిల్ కొంచెం కలిసి వాడతాను మంచి పరిమళం లియోటాల్‌స్టాయ్ గూడా తాగుడేమీ చెరుపుచేయదు, ఒళ్లు తెలియని స్థితిలో కిందబడి దొర్లుతాడు, స్మోకింగే చెరుపుచేసి, పిచ్చి ఆలోచనలు మెదడులో పట్టిస్తుంది అన్నాడు. నడుస్తూ మాట్లాడుకుందాము చాలాదూరం నడవాలి నడవలేకపోతే గట్టు మీదకూచుందాము అంగడులన్నీ తీసివుంటే, వాటినిచూస్తూ, జనాన్ని చూస్తూ యెంతదూరం నడిచినా అలిసిపోము నిర్మానుష్యమైన రాస్తాపై నడవలేము నడుస్తూ పక్కనే వస్తున్న సుశీలను గమనించింది విశాల,

యేమిటీ విశేషం నవ్వునటిచి పెడుతున్నావెందుకూ నాక్కూడా చెప్పు యిద్దరం నవ్వుదాం అలాకూచుందామా.

ఇద్దరు విశాలంగా వున్న మెట్టు మీద కూచున్నారు,

నా చిన్ననాటి సహాధ్యాయి వచ్చింది పిల్లలతో. కానే శలవలకు రమ్మని వ్రాశాను పిల్లలు హాలిడేయింగ్ నేర్వాలి. పస్ వే టికెట్ యిస్తాను అని వ్రాశాను అదివంట బాగారుచిగా అలాగ్గా చేస్తుంది కుకీస్ నేర్పింది. రుచులూ రేవంటకాలు అని పుస్తకం వ్రాయి, పబ్లిష్‌చేద్దామన్నా నేను పబ్లిషింగ్‌హౌస్‌లో పనిచేస్తున్నానని చెప్పాను. మార్కెటింగ్, అని నవ్వింది. యిప్పుడు చాలామంది రుచి అభిరుచీ అని వ్రాస్తున్నారు. నా

రచనలెవరు కొంటారు. వీడియోఫిల్మ్ తీసి టివి మీదచూపిస్తు న్నారు ఘుమ ఘుమలు అనిపేరు అనామిక రచనలెవరు నోటిస్ చేస్తారు. అని నవ్వింది. దగ్గువచ్చినట్టుతలవంచి చేయి అడ్డం పెట్టింది.

అనామిక్ అనేపద మెందుకు వాడిందీ మిస్టరీలో ఘుంచావే అన్నది సుశీల పొద్దువాటారి సూర్యుడు మంకెనపూవ్వరంగులోకి తిరిగి కిరణాలు వదలటం చూసింది.

నాకూ అలాగే అని పించింది, యేదో భ్రమకు లోనైంది మిలియనీర్ అనుకుని, మిడిల్‌క్లాస్‌మాన్‌తో స్నేహం చేసింది,

మాన్ అంటావేం? జంటిలేమాన్ అనద్దూ?"

"జంటిల్‌మాన్ కాదుగనక అనలేదు.

యెలా తేలింది?"

ఫైనాన్షియల్ క్రైసిస్‌లోంచి తప్పించాడని తలచింది. అట్రాక్టివ్ తియుని మాటలు అందమైన నవ్వుముఖం దాంతో దీనిమతిపోయింది నిడివిమీద డర్టీట్రిక్ తెలుసు కోలేకపోయినా వని అనుకున్నది.

అదేం భాష? డర్టీట్రిక్ యెలా అయిందీ?

పెళ్లైంది అనరాదుట దండలుమార్చుకున్నామనీ వల్లా కాదట గుళ్లోపెళ్లిలాటిది కానిచ్చామనీ చెప్పరాదుట మొగుడెవ రైందీ చూపించరాదుట గ్రాడ్యుయేటై, జాబ్‌లోదూరి, ఫెయిత్‌ఫుల్‌గా వుంటుందని, క్రైసిస్‌లోంచిలాగితే, సిల్లైజ్డ్ వర్సస్ అని అనుకుంటే, వల్లెటి గొడ్డులాగా, ఫండమెంటలిస్టు లాగా ఉయ్యాల కొంటానన్నదిట విశాల నవ్వింది,

అంటే మెడకహెల్ప్ తీసుకుంటూ గ్రాడ్యుయేటేతుంది గాబోలని వూహించివుండాలి లెపర్ అన్నది సుశీల.

బాగా అన్నావు, అలాగే మాట్లాడాడు వ్యవహారం చేయి దాటిందని చూసి సపోర్ట్ చేస్తానంతే అని మంచి కట్టడిలోవుం చేశాడు.

యెందుకుకూరుకున్నది కోర్టుకీడవకపోయిందీ?

డబ్బేదీ? డబ్బుంటే మెనీథింగ్స్ చేయచ్చు బొటాబొటిగా యిస్తాడు. అసలు మనిషి అందడు. మాయమౌతాడుట ఇం టామెవచ్చి, బకాయిపడ్డావని తిట్టిందిట.

లే, పోదాం కథ నడిచిందే ట్విస్ట్‌లేదూ? విశాలా లేచించి నడకసాగించారు అప్‌లాండ్స్ వచ్చాయి మెల్లిగా నడుస్తున్నా రిద్దరూ.

లేకేం వున్నది ఓశుభోదయాన శాంబరివుపయోగించాడు. అప్రీనీ పిల్లల్ని వెళ్ళి, తన ఆత్మీయులవద్దవుండమన్నాడు.

సుశీల ఆశ్చర్యపోయింది నోటిమీద చెయ్యివేసుకున్నది

అదెలా సాధ్యం వాళ్ళది ప్యూడవిజయ్‌గదూ. తీసెంట్‌గా బిహేవ్‌చేయరే మ ఖ్యాంశం లేదని అత్తారునవ్వరూ. దానికి తలఒగ్గిందా మర్యాదగా చూడరని చెప్పుకోలేదూ చెవిటివాని లాగా చూశాడా? డర్టీమాన్. అని యీసడింపుగా అన్నాది.

బాగా ఫ్లాటర్‌చేశాడు, సామోపాయం అప్లైచేశాడు.

నీపిల్లలు బుద్ధిమంతులు. మొదటి క్లాసు నించీ శ్రద్ధగా చదువుకుంటూ ఆటల్లోపాల్గొని ప్రైజులు తెచ్చుకున్నారు.

ప్రోగ్రెస్‌కార్డ్ మీద వాళ్ల మేడమ్ గుడ్ అని రాసింది, నీకొడుకూ డబుల్ ప్రిమోషనిచ్చింది. మాపిల్లలు చదవటంలేదు. ఒకటీ పిల్లరి మేనర్సూలేవు, నీవు నీపిల్లలూ వెళ్ళి అక్కడుండి నీ అల్లల్ని చూసి వాళ్లూబాగుపడతారు. చూసి నేర్చుకుంటారు. మనం గూడా బాగా చదువుకోవాలనుకుంటారు నాకు ఖర్చులు తగ్గతాయి, బిజినేస్ లాస్ మీద నడుస్తున్నాది, లోన్‌తేవాల్సి వస్తున్నది. మాఅమ్మ మాకు వండివడేస్తుంది మాఅన్న జీతం కడతాడు నీకుచీర పెడతాడు చదువుకుంటూ బుద్ధిమంతులైన పిల్లల్ని చూస్తే వాడికెంతో ముడచ్చట. అని బాగా గాలి కొట్టాడు. మరోవేపుచూస్తున్నాది విశాల వుబ్బివెళ్ళిందా ధర్మ రాజల్లే రెండోసారి పాచికలాడిందా? దుర్యోధనుని వంటి అన్న గారి పాచికపారిందా? అనడిగిందారుద్దాగా.

లేదు సుశీలా నాసహాధ్యా యినేర్పుగా పాచికలాడి తప్పించుకున్నది గిలిచింది

యెలా తప్పించుకున్న దీ మిలియనీర్ గదూ నిలానూ.

ఫ్పూడో మిలియనీర్ గదూ వదిలించుకోవాలని చూస్తున్న డని గ్రహించింది. ఇప్పుడెలావెళాం మిలియనీర్‌గారూ? యేదీ జరగనే లేదనీ, మెవత్తైనో చేరదీశానని దాన్ని పిల్లల్ని దాచా డని యిలాంటి వాళ్లెంతమంది దాక్కున్నారో దైవాని కెరుక అన్నీ టాషటాషవేశారుగదండి నేను నిర్భితిగా మీయింటో చేరితే తక్కినవాళ్లూ ధైర్యం కూడగట్టుకుని వారి సంతానంతో వచ్చేస్తారు మీయింటికి రెండు పూటలా మీఅమ్మ గారు వండివడ్డించగలరూ. పోనీ వడ్డించగలరందామన్నా పిల్లలంతా కొట్టుకుని, తూలానాడుకుని, గేలిచేసుకుని, పొగరు

మోతులౌతారు మీపిల్లలకి మంచి ట్యూషన్ కుదిర్చి పెట్టాండి మిలియనీర్‌గారూ అన్నా దట నవ్వుతూ వాళ్లు ట్యూషన్‌కి వెళ్ళం లేదు జీతనష్టమైంది. అన్నాడట.

ట్యూటరూ యింటికి వచ్చి చెవుతాడుసార్. ఈబిల్డింగ్ లోనే ఫోర్త్‌ఫ్లోర్‌లో వన్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో అద్దెకున్నాడు ట్యూటర్. యెవరికైనా ట్యూషన్ కావాలంటే నన్ను రికమెండ్ చేయి.లీ అటమీదరాసి కనబడేచోట వేలాడదీశాననుకో. పల్లెలో పెద్ద కుటుంబమున్నాది. నేనుసైట్ కాలేజీలో లెక్చరర్ని పిల్లల్ని అదుపుచేయగలను అనిచెప్పి వెళ్లాడు పిలుచుకురానా? అని నవ్వుతూనే అడిగిందట వినిపించుకోకండా, జుట్టె పీక్కుంటూ: యడమవేపుఛెస్ట్ మీద చేయబోర్లించి కుడిచేతి మధ్యవేలితో కొట్టి చూసుకుంటూ వెళ్ళిపోయాడట.

సుశీల నిలబడిపోయింది. ఆం! అని నోరుతెరిచింది. కొంపదీసి మనబాసుకాదుగదా అప్పుడో మిలియనీరూ! నీసవోర్డరెలావుంటాదని అడక్కపోయినా విశాలా!

ఆ నాకూ యిప్పుడే తట్టింది అడిగాను చెప్పింది. నువ్వన్నట్టే నాకూతోస్తున్నది. బాసుగారే,

పెద్దరాయి దోవచూడు. పడిపోతావు రక్తదోషముందేమో టెస్ట్ చేయించాలేమో.

రక్తదోషమంటే లెప్రసీగాదూ ఇటినేవెళ్లే దోవనేపోతున్నా విశాల వెళ్ళిపోయింది.

కథా నిలయం
5241
శ్రీకాకుళం

## 4

ఐసియల్ అంటేయేమిటీ? ఈశ్వరి అడిగింది.

ఇంద్రజిత్ కార్పొరేషన్ లిమిటెడ్. జగన్మోహిని జవాబిచ్చింది, లెక్కలు చూస్తున్నది.

అంబానీ బిజినెస్‌లాగా పెద్దదా? అన్నీలాభిస్తాయన్నమాట కె. మార్ట్ జోర్డాన్‌మార్ష్ అని పెద్దవ్యాపారాలు చూసొచ్చా విదేశాలలో అలాగా? యీశ్వరి అడిగింది

అలాగే ఈమధ్య కొత్తవిభాగాలు ఓపెన్‌చేశారు.

యేమిటవి? నేనుగూడా జాబ్ చేయాలనే వచ్చా,

కంప్యూటర్ కోర్స్ పరీక్షకు పంపుతారు కొత్తడిజైన్లు వేసి రెడీమేడ్ దుస్తులు తయారుచేయటం ప్రైవేట్‌గా పరీక్షలువ్రాసి యెమ్మే డిగ్రీతెచ్చుకోవచ్చు బెనారెస్ యూనివర్సిటీ, పూనా వంటికివున్నాయి. కంపెనీవారే పంపుతారు. చీరలమీద సిల్క్ దారాలతో పూలుకుట్టటం మంచి గొంతుగలవారి పాటలు రికార్డుచేసి అమ్మటం జరీబుటీ దారీ పని నేర్పటం గులాబీలు రకరకాలు పెంచి ప్రదర్శన జరుపుతారు హెల్దీబేబీ ప్రదర్శన, డాగ్స్ షో కోళ్లపెంపకం, తేనెటీగల పెంపకం. అంటున్నాది జగన్.

అన్నెట్లా రన్ చేస్తారు. నమ్మలేను మీబాస్‌కి మెంటల్ డిసీజున్నదేమో కొంతమంది ఫిల్మ్స్ తీస్తూవుంటారు. స్ట్రింగ్ అఫ్ ఫ్లాప్స్ వచ్చినా మానరు. అన్నది యీశ్వరి,

14.52



మెంటల్ డిసీజెస్‌నీ, బొల్లీ, పొడలూ, లెప్రసీవంటి వాటిని లెక్కచేయరాదు, కర్మవీరులం కావాలని మాబాస్ ఐడియా మనది కర్మభూమి,

లెప్రసీగూడా లెక్కచేయరూ వింతె.

చేయుము ధనార్జనకే ప్రియ్యారిటీ యిస్తాము విశాల వచ్చింది ఈశ్వరిని చూసింది

కూచో విశాలా! ఈమె ఈశ్వరి ఈమధ్యే పరిచయమైంది తాను చేసేజాబ్ సంతోషమివ్వటం లేదుట మరోటి అందితే దాన్నివదిలేయాలని చూస్తున్నదిట మనకార్పొరేషన్లో చేరమన్నా వివరాలడుగుతున్నది, లెప్రసీ అనే పేరు వినగానే అదిరి పడింది. ఇక్కడెక్కడన్నా లెపర్ వున్నాడా అనిచూసింది నాల్గువేపులా అదేం చేయదు అంటువ్యాధిగాదు. క్యూర్‌చేస్తుగూడాను అని ధైర్యంచెపుతున్నా మనకు మరో కోలీగ్ వస్తుంది.

విశాలకుర్చీలో కూచుంటూ ఈశ్వరితో అన్నాది.

తప్పకుండా అప్లైచేయాల్సి మీరు మేమంతాలేమా అంతగా వుండలేకపోతే అప్పుడే రిజైన్ చేయొచ్చు వన్‌మంత్ పేమెన్ట్ బోనస్‌యిచ్చి సంతోషంగా పంపిస్తాడు మాబాస్ కావాలంటే మళ్లా అప్లైచేసిరావచ్చు అని నవ్వింది.

మీరిద్దరూ తోడుదొంగలల్లేవున్నారు సరే అప్లైచేస్తాను. అన్నిలాభాలుంటాయా? ఏమైనా భరించాలేమో. ఇష్టదలేక పోయినా, సంఘానికివెరిచి మొగుణ్ణిభరిస్తాం చూడండి, అన్నదాలోచిసూ.

కరెక్ట్‌గా వూహించారు అక్కడజీతానికి వెరుస్తాము. భరిస్తాము. అని తలొంచుకు నవ్వింది విశాల,

మొత్తానికి భరించాల్సిందోటి వుందన్న మాట నవ్వుతూ తలవూపారు యిద్దరూ.

వాళ్ల స్నేహం వర్షాకాలంలో పూలతీగలాగా పెరిగింది, మధ్య మధ్యకార్పొరేషన్ని గురించి చర్చిస్తూ స్వంతవిషయాలూ చెప్పుకునే వాళ్లు.

ఆనాడు జగన్మోహిని మాటాడకుండా వింటూ, టీతాగ కుండా మౌనంగా కూచున్నది.

అలావున్నారేం జగన్! క్రైసిస్‌లోవుంటే మాతో చెప్పండి టాకిల్ చేస్తాము, ప్రాబ్లమ్ అయితే సాల్వు చేస్తాము విశాల నవ్వించాలని చూసింది.

థాంక్యూ మీరిద్దరూ నాహితులని గుర్తురాలేదు ప్రాబ్లమే. మీరుసాల్వ్ చేయలేరేమో, అని సందేహించింది.

మనకు పూర్వం ఆడపిల్లలకి చిన్నప్పుడే పెళ్లి చేసేవారు పిల్లవయసొచ్చేదాకా, అత్తారింటికెళ్లేదాకా రకరకాల నోములూ వ్రతాలు చేసేది. ఆరోజుల్లో మగవారు పోతూవుండేవారు అంటే మేల్‌డెత్‌రేట్ యెక్కువ అట్టిమగడు దీర్ఘాయుష్మంతుడుకావాలని నోచేది మంగళగౌరీ, చిట్టీబొట్టూ అలంకారగౌరీ, మూగనోము, సావిత్రిగౌరిదేవి, పండూతాంబూలం, మాఘపాదివారాలు చేయించేవారు కొన్ని అయిదేళ్లునోస్తే, కొన్నితొమ్మిదేళ్లు అన్నిటికీ కవులు కథలల్లారు కొన్ని కథలు చాలా ఇంటురెస్టింగా

అవన్నీ చెపితే ఆమెప్రాబ్లమ్ సాల్వు అవుతుందా?

నీకూరికే తొందర. వాటిల్లో అలంకారగౌరి బావుంటుంది. ఆ అమ్మాయికీ ప్రాబ్లమ్‌వచ్చింది.

సరే వింటాము బి బ్రీఫ్ యీశ్వరి నవ్వింది

ఒకమ్మాయి విచారంగా వుండేది గౌరీదేవి ముత్తైదువ రూపంలో వచ్చింది విచారంగా వున్నా రేమమ్మాయీ? నాతో చెప్పు అన్నది

ఆర్చేవారా తీర్చేవారా? పొండి అనిమూతి ముడిచింది

ఆర్చగలను తీర్చగలను చెప్పు అన్నాది గౌరి

యెప్పుడూ జిడు వోడుతూ వుంటావెందుకనో అనిదుఃఖించిందమ్మాయి

దానికోచిట్కా వున్నదమ్మాయీ! అలంకారి గౌరి నోము వోయాలి అన్నది గౌరి

యేమిచేయాలి? అనడిగిందాశతో-

పెందలకడలేచి, వీధిచిమ్మి కల్లాపుచల్లిముగ్గేసి, యిల్లు చిమ్మిగిన్నెలు తోమి, స్నానం చేసి మంచి బట్టలుకట్టాలి తల దువ్వుకుని బొట్టూకాటుకా పెట్టుకోవాలి సూర్యోదయం కాగానే సూర్యునికి నమస్కరించి పండునైవేద్యం పెట్టాలి యేపండూ యింట్లో లేకపోతే దోసపండు పెట్టచ్చు ఇంట్లోపనిసాయం అయిపోయాక, ఒక పళ్లెంలో, అద్దం దువ్వెనా, అత్తరు పన్నీరు, బొట్టూ కాటుకా, పండూ తాంబూలం చిన్నిసీసాలో నూనెపోసి పుల్లవేసి పెట్టుకుని, అయిదిళ్లలో ముత్తైదువలకు, లేదా కొత్తగా పెళ్లైన అమ్మాయిలకుగానీ, అలంకారం చేసిరావాలి.

దువ్వెనతో రెండువేపులా దువ్వి వరిమళతైలం వుల్లతోరాచి అత్తరు పన్నీరు పూసి, బొట్టూకాటుకా అందించి, తాంబూల మివ్వాలి అద్దంచూపిస్తూ అలంకారమైందా అని అడిగిపూలు యివ్వాలి ఇంకనీవు జిడ్డువోడవు దీనిపేరే చాయని శృంగారం మాయని మడత అనే అలంకార గౌరీవ్రతం. అనిముగించింది గౌరమ్మ అలాగేమేమూ సాల్వ్ చేస్తాము.

మూగనోముంటే? అనడిగింది శైలా.

ప్రాబ్లమ్ చెవ్పరా జగస్!

చెప్తా చెప్తా ఆమె అడిగింది చెప్పండి.

అయిదిళ్ళలో ముత్తైదువల్ని పూజించేప్పుడు మాట్లాడ రాదు వలకరించినా జవాబివ్వరు పన్ను కనబడరాదు.

చిట్టీబొట్టూ అంటే? అనడిగింది అజీమున్నిసా మీరు వడతారాయేం? మీకు రంజానున్నది బక్రీద్ వున్నాది.

తెలుసుకోరాదా వినటానికే బాగున్నాయే.

అదీ అంతే కొంచెం మార్పు మొహాన బొట్టులాగా గంధం కుంకుమా పెట్టి. రెండు అక్షింతలు అతికించినట్టు అడ్డంగా పెడతాడు వూడవు. గంధం చిక్కగా పేస్టులాగా వుంటుంది.

పాటలు గూడా పాడుతారుటగదూ అన్నది లూసీ మీరు కెరోల్స్ పాడుకోరూ?

చిన్నదపాడి వినిపించరూ షిక్షన్‌లాంటిది కావాలి.

అత్తగారి పుత్రునకు, మామగారి కొమరునకు, బావగారి తమ్మునకు మరిదన్నకూ, మానాయనల్లునకు, అబ్బాయి

నాయనకు, అమ్మకు తమ్ముడికి అయువు ఐశ్వర్యమిచ్చి రక్షించు గౌరీ అనినవ్వింది విశాల.

చాలా బావున్నాది. అన్నాది లూసీ

మరి ప్రాబ్లమ్ చెప్పాలి.

ప్రాబ్లమే మరి నేను ఒకగదిలో అద్దెకుండెదాన్ని తక్కినవన్నీ వుమ్మడిగా వాడుకోవాలి అవస్థగావుండేది మా మామ కూతురొచ్చి, నీకు వన్‌బెడ్‌రూమ్ ఫ్లాట్ కావాలా నేను ఖాళీ చేస్తున్నాను నాకు టు బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ అందింది, మారుతున్నాను. అన్నాది వెంటచే వెళ్ళి మూడునెలల అద్దె ముందే కట్టాను ఆ అపార్ట్‌మెంటులోకి మారాను. పరిసరాలు బాగున్నాయి. అటస్థలం పార్క్ షాపింగ్ కాంప్లెక్స్ యేడంతస్తుల భవనం కార్ పార్కింగ్. కాని నాసంతోషం మెన్నాళ్లో నిలబడలేదు, మాచిన్నాన్న కూతురు తన చిన్న బిడ్డతో వెలవెలపోతూవచ్చింది దాన్ని చూస్తే దాని సుస్తీ చూస్తే మళ్లా యెక్స్‌పెక్టచేయబోతున్నట్టు కనిపించింది చుట్టపుచూపుగా వచ్చిందనుకునె ముద్దుచేశాను నెత్తిమిదినించి దిగదని తెలిసింది. మీరు చెప్పిన నోములూ వ్రతాలూ మొగుడిలాంగ్‌లైఫ్, ప్రాస్పరిటీకోసమైతే యీ చెల్లెలు పాతికేళ్ళులేనిది, వాబిల్లి అటువంటి వాడికందకుండా పారిపోవాలని వచ్చిందని తెలిసింది. అని ఆపేసింది జగన్

వివరించమవలేదు: టాకిల్ చేయాలా, సాల్వ్ చేయాలా చూడాలి. అన్నాది విశాల.

అయ్యవారిని చేయబోతే కోతైందని సామెత అలాగా జాబిల్లి పప్పులోకాలేసి బాగ్జెట్‌లాగా అయింది యెవడికిచిక్కిందో వాడిదృష్టిలో యిది భార్యకాదు,

యెలాఫ్రూల్ అయిందీ? అనడిగి .దిలాసి

దాన్నో యింట్లో వుంచాడు. జాబ్‌చేయలేక పోయిందిట గుడ్‌ఫర్‌నథింగ్ అన్నాడుట తనవారు వని మీదవస్తున్నారు, కొన్నాళ్లైటన్నాపొమ్మన్నాడుట కాని పుష్కలంగా మనీ అందించడు స్టింజీయేమో జాబిల్లి చిన్నపిల్లలకుస్వెట్టర్లు మేజోళ్లూ టోపీలూ అల్లి, రెడిమేడ్ షాపులో యిచ్చి డబ్బుచేసుకుంటున్న దని తెలిసి, అదివాడుకుంటున్నావుగా అని యెలవెన్సు యింకా తగ్గించాడు. బేబీకేరె సెంటరని నడుపుకున్నది, వాళ్ళవాళ్లు వచ్చారు. వంటమనిషీవచ్చింది. కాని దీన్ని గేలిచేసి యిన్సల్ట్ చేశారు. అపిల్లలు నీపిల్లలేనా అని నవ్వారుట వాళ్లువెళ్లాక చెప్పుకుంటే, అవన్నీ భరించాలి. మరీ యెక్కడికీపోకండా యింటిపట్టునే వుండటమేం? నేనుకావాలంటే అంతే. పనిమనిషి మీద కంప్లెయింట్ చేస్తే దాని పక్షంమాట్లాడి. దానికష్టాలూ అనారోగ్యం యేకరుపెట్టాడుట తీసేయను అన్నాడట దాన్ని మెల్లిగాబాగు చేస్తాను అన్నాడట.

నాటెహజ్ బెండ్‌బైవ్ అక్కా! సేలియర్ బైవ్ అక్కా! బొమ్మపెట్టి పూజచేసుకోనివ్వడు. విసిరేశాడు వాడికి విగ్రహారాధన అలవాటు చేయకు కర్మయోగికావాలి అన్నాడట,

ఇప్పుడే యెం యోగీ, మూడో యేడుగడుస్తున్నాది. అన్నదిట వనంతా చేసిపెడతాఅక్కా. నన్ను వంపేయకు ఓసారి పారిపోయినా వెతికి వెతికి పట్టాడు. మళ్లాపారిపోతానని వాళ్ళ వాళ్ళకుస్వాధీనం చెసేట్టున్నాడు కల్లాకం నేనా హింస భరించలేను. అని యేడిచి ప్రాక్టికల్‌గా నాకాళ్లు పట్టుకున్నది జాబిల్లి అని మొహం అద్దుకున్నది.

డైవోర్సు తీసుకుంటె యెప్పుడో విరగడయేదే హింస,

అని యీశ్వరి మొహం అద్దుకుంటూ అన్నది.

దానికి వీలుగాలేదు యెలా ప్రొసీడ్‌కావాలో తెలియదుట పిలవగానే యెందుకొచ్చావు. కొడుకునిచ్చాలేదా? అంత అభిమానం గలదానివి ఆనాడె షాప్‌కి చీరవురిబుట్టు కోకపోయావా? కనేశావు పెంచుకో సపోర్ట్‌చేస్తున్నాగా అని వురిమి వెళ్ళాడు యేడుస్తుంటే ఓద్దేసముదాయించాడట కాని దేరిజలిమిట్ రాగానే కనపడకపోతే యెక్కడికెళ్ళావు? అని నిగ్గదీస్తాడు. ఇంటోనే కనిపిస్తే, యిరుగుపొరుగుతో ఫ్రెండ్లీగా వుండలేవూ నీవాళ్ళతోనూ పడదు నావాళ్ళతోనూపడదు పగబట్టావా? నేనే నీకన్నీ చేయాలా, వాళ్ళకార్లోవెళ్ళి నీక్కావాల్సినవి తెచ్చుకోలేవూ? గుమాస్తానా? సరుకులు కొని తెచ్చి అమర్చాలా. యింటో కూరుకుపోతున్నాలే నా ఫ్రెండ్ భార్యావచ్చి పార్టీయివ్వాలి కుకింగ్‌లో హెల్ప్ చేద్దువుగాని రాఅంటే వెళ్ళలేదుటేం? యేమిటి నీస్టేటస్? ఈపుటెవరన్నా పిలిసే వంటచేయటాని కెళ్ళాల్సిందే అంతేగాదు మాపిని ఆకామాలై చేస్తూ బంగారం దానమిచ్చుకుంటుంది పర్వదినాన పోయితెచ్చుకో అంటే వెళ్ళలేదు, నీగోరో జనంనువ్వూ మాటాటాయీ, ఆయనలేడీతో వస్తున్నారు ఆమెని అమ్మా అని పిలిస్తే సంతోషిస్తుంది కులం వేరైతేనేం ప్రేమ గలమనిషి చీరకొనిపెడుతుంది నీకొడుక్కి రెడీమేడ్‌దుస్తులు కొని పెడుతుంది పూసుకు తిరగటంనేర్చుకో వర్ణభేదమా? నీవర్ణమేమిటి నువ్వు చేసినపనేమిటి? కలుపుగోలు తనంగా వుండక బెట్టుగావుంటివా క్షమాపణ చెప్పిస్తా అని అరిచి వెళ్ళాడట

ఇది పారిపోయివచ్చింది దాని అభిమానం మీద దెబ్బ తీశాడు ఇదే అన్నీ మానేజ్ చేసుకుంటే బెడ్డింగ్ చేసి వెళ్ళిపోవా లని ఆశయమేమో అని మొహం అద్దుకున్నది. శ్రోతలంతా ఒకరిమొహాలొకరు చూసుకున్నారు.

మనిషికి బాధిస్తావున్నదేమో. అందుకని లొంగదీయ గలిగాడేమో మీలోసారి దర్శించకపోయారూ, పోనీవర్ణించ మనలేదూ కనీసం? అనడిగింది మార్గరెట్

లెప్రసీ పీడిస్తూ వుండివుండాలి అదిపైకికనపడదు వళ్లం తాపాకినట్టే మనస్సుకీ పాకుతుంది. అది పైతృకంగాగుడా వస్తుంది బ్లడ్‌లోవుంటుంది బీజంలో వుంటుంది.

మెల్లిగా రెండు గుర్తులు చెప్పింది జగస్.

శ్రోతలు ఆఁ అంటూ మూర్ఛపోయారు.

స్టోరీటెల్ల్పరే నీళ్లు చల్లి, విసిరి లేవదీసి సాఫ్ట్‌డ్రింక్స్ అందించింది,

మీరు వినలేక పోయారూ, నేను చూడలేకపోతున్నా చెల్లెలు బాబిల్లి హిస్టీరికల్ తలుపులుకియ్యాలదు, కిటికీలకి హెవీ కర్టెన్స్ వేసింది, చిన్నఫ్లాట్ అలా అన్నీ మూస్తేచాలా వేడి అన్నది.

ఇద్దరు కోవర్కింగ్ వుమన్ చెరోవేపూ కౌగలించుకున్నారు వీపు మీదరాచారు జగస్ చూసింది.

అప్పర్ మనబాసే.

కూచున్నది కూచున్నటే ఫ్రీజ్ అయింది జగస్

సరే పెద్దప్లాబ్లమే యిచ్చారు సాల్వ్ చేస్తాము మీరు మీ జాబిల్లిని తోలేయకండి కొంచెం ఓపికపట్టాలంతే,

నేనొచ్చి మీకు సాయముంటాను మనం అద్దెవంచుకుందాము నేనున్నయిల్లు వెకేట్ చేయాలి మేడ వేసుకుంటారుట యింటివారు. అన్నది యీశ్వరి.

తప్పకుండారండి ఒకరికిద్దరం తోడుంటాము, జాబిల్లికి. అన్నది జగన్.

**5**

వర్కింగ్ నిమెనంతా సరైనసమయంకోసం వేచిచూస్తున్నారు శ్యామల రిసెప్షనిస్టు అన్నాది.

గోసంరక్షణ సంఘం, జీవకారుణ్య సంఘం, మానవ హక్కుల పరిరక్షణ సంఘం. వైల్డ్‌లైఫ్ రక్షణ సంఘం అని వున్నాయి అలాగేమనం లెప్రసీ క్యూర్ సంఘంగా యేర్పడి, లెపర్స్‌కి కొంతైనా సేవచేద్దాము.

ప్రతీ సంఘానికి ఫండ్స్ కావాలి అక్కడొస్తుంది చిక్కు అన్నది విశాల.

ఓచిన్న గుడి కట్టించి, పబ్లిసిటీ యిప్పిస్తే, కొంతైనా రాబడి వుంటుంది అనినవ్వింది లూసీ.

మాకజీన్ ఒకామె వయసుచెల్లి, ఒక ఆశ్రమం స్థాపించింది లెపర్స్‌కి ఆశ్రియమిచ్చింది వాళ్ళేచాలా పనిచేసి కూరలు పండిస్తారు. కజీన్ బోధచేసీ, సువార్తవినిపించీ, మందులూ గుడ్డలూ, కిరాణా సేకరించి తెస్తుంది పూల తోటవేసింది,

దానిమీదా ఠాబడివస్తున్నది, క్రిమంగా ఆశ్రిమానికి పేరు వచ్చింది స్వయం పోషకమైంది రోగం గూడా నయమౌతున్నదని వార్తవ్యాహించింది ఇదంతాపది లేక పన్నెంతెళ్లలోనే జరిగింది అమెరికిమధ్యేసన్మానం జరిగింది కొత్తకాలెజస్‌కి ఫండ్స్ యిచ్చారు

నేనేం చేయులేను ముష్టెత్తమూ చాతగాదు నాకు మంత్రమొచ్చు ఉపదేశం పొందాను, దానిని రోజుకిఖరపై ఒక్కసారి జపిస్తే యేడువారాల్లో ఫలితం కనబడుతుంది. గురువుగారు నమ్మకంగా చెప్పారు, జపిస్తాను. అన్నది క్కర్క్.

మన ఐ సి యల్ నష్టంమీద నడుస్తున్నది అవ్వాల్లో పీకలవరకూ కూరుకు పోయిందని గుసగుసలాడుకుంటున్నారు. మీకుతెలుసా? అని అడిగింది శాంతి స్టెనో.

మనని కన్సల్ట్‌చేస్తాడేమో. బాస్ అప్పుడు కలగజేసుకుని ఒడ్డెక్కిద్దాము లేకపోతే గాడిద కథలాగా అవుతుంది. అని నవ్వింది సరస్వతి.

ఆ కథ చెప్పరూ? కోమలి టైపిస్ట్ అడిగింది.

మీ కందరికీ తెలియదూ?

తెలిస్తే అడుగుతామా?

ఒక చాకలి కుక్కనూ, గాడిదనూ పెంచుతున్నాడు. కుక్కకావిలికాస్తుంది. గాడిదగుడ్డల మూటలు మోస్తుంది మంచి ఆదాయం లేక కుక్కకి అన్నంవేయుటం మానేశాడు చాకలి. అయినా కుక్క వాకిట్లోనే పడుకునేది అనాడు దొంగలువచ్చారింట్లోగాడిద అడిగింది.

అరవ్వేం యజమానిని లేపవూః

నాకు కావలి కాసేందుకు అన్నం వేయటం లేదు. యెం దుకులేపాలీః యెందుకరవాలీః అన్నది కుక్క.

గాడిద తన తెలివితేటలు బైటబెట్టింది పెద్దగా ఓండ్రి పెట్టింది గాడిద అరుపులతో మెలకువవచ్చిన చాకలి, నిద్ర భంగం చేసిందని, కర్రతోవచ్చి, గాడిదను మోదాడు.

కథ అర్థమై అంతా నవ్వారు,

## 6

ఉద్యోగినుల కోరికఫలించింది సరస్వతి మంత్రం జపిం చటం ఫలించింది ఆనెలగడిచి ఫస్టుతారీఖున మీటింగ్ పెట్టాడు యింద్రజిత్.

ఈలోపలలైబ్రేరియన్, లాయరు రంగారావు, స్టోర్ కీపర్ సుజనజీవనా వాళ్లకప్పగించిన గదులను క్లీన్‌చేస్తుండగా ఉత్తరం వీలునామా లభించాయి బాసుతండ్రి రామదాసు వ్రాసినవి అవి.

ఈ నా యేకైక పుత్రుడు జబ్బుచే పీడింపబడుతున్నాడు వీడిని దయగా చూడాలి. ఉత్తరషేమో తండ్రికొడుక్కి వ్రాసి నది.

నాయనా ఇంద్రజిత్! భగవధ్యానం ఆపకు మరువకు సమయానికాదుకుంటాడు సర్వశక్తి మంతుడు యేరూపంలో నైనారావచ్చు నువ్వు గుర్తించలేకపోవచ్చు కాని దైవము దయామయుడు తండ్రిరామదాసు రహస్య సమావేశం జరుపు కుని వాటిని చదివారంతా.

ఆ జబ్బు లెపోసీయే మనమంతా ఒకటైనయం చేద్దాం అన్నారు ఉద్యోగినులు,

7

మీటింగ్‌లో యింద్రజిత్ లేచితానే స్వయంగా కర్పొరేషన్ గురించి రిపోర్ట్ చదివాడు అర్ధికంగాయెంత దెబ్బతిన్నదీ తెలియజేయబడింది తనస్వంత అభిప్రాయం నవ్వుతూనే చెప్పాడు

నేను యేబాంక్ నాశ్రయించిగానీ లోన్ తీసుకురాను, మరేమైనా ఉపాయం చెప్పగలరేమోనని మిమ్మల్ని ఒకచోట చేర్చాను నిరభ్యంతరంగా మీ అభిప్రాయాలూ, సలహాలు చెప్పచ్చు, యివ్వచ్చు, వింటాను నాకునామోషీగాలేదు. అలివి కాకపోతే మొత్తం వ్యాపారం వేలంపాటపెట్టి, యెక్కువ బిడ్డింగ్‌కి అమ్మేస్తాను అనికూచున్నాడు,

అందరూ లేచారు

అవసరంలేదు బాస్! మేము షేర్లువేసుకునికొన్కుంటాము జ్యూయలరీ తనఖా పెట్టి డబ్బుతెస్తాము డెబ్భై అయిదు శాతం వ్యాపారం కొంటాము, ఇరవై అయిదు శాతం మీరుంచుకుని మేనేజ్ చేసుకోండి మాకు సలహాదారుగా ఉండండి, అన్నారు ముక్తకంఠంతో.

చాలా సంతోషం, మీరంతాయిలా నన్నాదుకుంటారనీ నామీదయింత అభిమాన ముంచుతున్నారనీ తెలుసుకోలేక పోయాను. సారీ. ఇదెలావుందంటే గ్రాండ్ హోటల్ అనే దానిని; దాని యజమాని అమ్మజూపితే కొన్నది అహోటల్లో పని చేసిన క్లర్కేనట తనూ భార్యా అన్ని విషయాలూ స్వయంగా చూసుకుంటూ, అహోటల్ని నడపగలిగారట అలాగే ఒకస్టూడియో అమ్మజూపితే కొన్నది డానిగేట్ కీపరేనట వాడు చక్కగా మానెజ్‌చేసి, కలర్‌లాబ్‌గూడా పెట్టాడట ఫిల్ము గూడాతీశాడట అదంతా దైవానుగ్రహం అని తెలిసివచ్చింది. థాంక్యూ. అన్నాడు నిలబడి,

షరేబాస్! మంచిరోజు చూసి, పూజచేసి, పార్టీయిచ్చి, లాయర్లను తెచ్చి, యెవరెవరెంత భాగం కొన్నారూ రాత కోతలు పూర్తిచేయిస్తాము కొత్తగా స్వంతదారులమై బిజినెస్ నడుపుకో బోతున్నందుకు, అదీమోడరన్ మెథడ్స్ మీదరన్ చేయదంచాము గనక, ఖాతాదారులను మనస్సులో వుంచుకుని వారికి అవసరమైన సౌకర్యాలు యేర్పాటు చేస్తూ, ఫిల్ము గూడా వినోదకార్యక్రమంలో చేర్పాము మీరాచిత్రం చూసి ఆనందించాలి.

సభముగిసింది. లేచారు.

## 8

టి. వి. మీద వీడియో ఫిల్మరన్ అయింది. వద్దచిత్రమే టికెట్ గూడా పెట్టారు. ఓపెన్‌థియేటర్ కావటంవల్ల చల్లగా

వున్నది కథ రెండున్నరగంటలు నడిచింది. విశ్రాంతి సమయంలో అల్పాహారం సాఫ్టడ్రింక్స్, కాఫీ, టీ అరదించారు చాకలెట్‌పాలు వందురవం పిల్లలకి వంచారు.

ఇంద్రజిత్ స్థిరంగా చూమని చూశాడు.

ఆ చిత్రం పాతయింగ్లీష్ పిక్చర్‌లాగా మొదలైంది. ఒకయువకునికి తనవ్యాధి పేరు తెలిసింది. అదిలెప్రోసి తనను తాను అసహ్యించుకున్నాడు ఒళ్లంతా వ్యాపిస్తుందని భయపడ్డాడు తనను సంఘానికి దూరం కావాలి వాలానిరాశపడ్డాడు కాని ఒకమ్మాయి వచ్చి అతనిని వూరడించింది అక్కడొక సెలయేరున్నదిరా ఔషధులుకలిసినీరు ఆసెలయేరులో ప్రవహిస్తున్నది. రా జీసస్ మీద నమ్మకముంచి, దానిలో స్నానం చేయి. నయమౌతుంది దయామయుడైన యేసునాథుడు వన్నెండు మందికి ఆవ్యాధి నయంచేశాడు. అని ధైర్యం చెప్తూ పిలుచుకెళ్ళింది. యువకుడు మొదట ఆ అమ్మాయి మాటలమీద నమ్మకముంచాడు తర్వాత జీసస్‌దయను నమ్మాడు నిర్మలమైన మనస్సుతో సెలయేరులో స్నానంచేశాడు రోజూ చేశాడు వ్యాధిపూర్తిగా నయమైంది. అనాటినించీ జీసస్‌ని నమ్ముకుని ఆయన చెప్పినదయను ఆచరణలో పెట్టాడు.

తరువాతి కథా యింటరెస్టింగా వుండి చకచకానడిచింది ట్విస్ట్స్ అండ్ టరన్స్‌వున్నాయి. ఇంద్రజిత్‌కి ఆకథెక్కడో చదివినట్టే వున్నది. అబ్బాయి వితండవాదం, ప్రవర్తన,

పక్షపాతం, అమాయికలను వంచించి గుప్పెట్లో పెట్టుకోటం, అరొగెన్స్, తప్పున్న చోట శిక్షవేయడు. తప్పులేనిచోట లోకువగా వున్న వాడికి శిక్షవేయటం పొసెసిల్, అలాటికారెక్టర్ గలవాడు చివరికి వచ్చేప్పటికి, అని మానస్సుకు వచ్చిన లెప్రొసీగా చూపించారు సత్యం తెలుసుకుని పరివర్తనచెందాడు దయాగుణం అలవరచుకున్నాడు. వివేకంపెంచుకున్నాడు, చిత్రంగా లెప్రొసీ తగ్గిపోయింది. మనస్సు అద్దంలాగా అయి అందులో అబ్బాయి కనిపించాడు. తెల్లనితెలుపు చిరునవ్వు.

ఈనాడు లెప్రొసీ పూర్తిగా నయమౌతున్నది అని కథ ముగిసింది.